క్లుప్తంగా

నీటి సరఫరాకు అంతరాయం

భువనగిరిటౌన్ : పట్టణంలోని స్థానిక టీచర్స్ కాలనీలో వాల్వ్ మరమ్మతుల కారణంగా భువనగిరి పట్టణంలో అక్టోబర్ 1, 2వ తేదీల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పాడుతుందని మున్సిపల్ కమిషనర్ భట్టు నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంఎస్ స్వామినాథన్‌కు నివాళి

భువనగిరి: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో శుక్రవారం ఎంఎస్ స్వామినాథన్ మృతి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి , జిల్లా మార్కెటింగ్ అధికారి సబిత, మార్కెట్ కమిటీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

చౌటుప్పల్ : వైద్యం కోసం ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్థానిక ప్రభుత్వాస్పత్రిలో శుక్రవారం ఏర్పాటు చేసిన వారం వారం ఆరోగ్య మేళాను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ అలివేలు, వైద్యులు సుమన్‌కళ్యాణ్, కామేశ్వర్, కాటంరాజు, సృజ, పార్థసారథి, శివకుమార్, అపర్ణనవమి, వివేక్ పాల్గొన్నారు.

రజకులపై దాడి హేయమైన చర్య

బొమ్మలరామారం: మండలంలోని చీకటిమామిడి గ్రామంలో వారం రోజుల క్రితం రజకులపై జరిగిన దాడి హేయమైన చర్య అని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి అన్నారు. ఈ దాడిని ఖండిస్తూ శుక్రవారం బొమ్మలరామారం మండలంలోని చీకటిమామిడి చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. రజకులను గాయపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డిలను కోరారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్, టీఆర్ఆర్ సౌత్ జోన్ కన్వీనర్ గొలనుకొండ భాస్కర్, జిల్లా అధ్యక్షులు బండిరాల సుశీల, జంగయ్య, అశోక్, మామిడాల సోమయ్య, జంగయ్య, నర్సింహులు, భూమయ్య, పావని చంద్రమౌళి, మల్లయ్య, సాయిలు, రాజయ్య పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

తుర్కపల్లి : పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని ఎంపీపీ సుశీల రవీందర్ నాయక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సరిత, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ ఇన్నా రెడ్డి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరిత, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, ఎంపీఓ మాలిని, సూపరింటెండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ చేయాలి

ఆత్మకూరు(ఎం): మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనువాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తహసీల్దార్ అండాలుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నిలిగొండ మత్స్యగిరి, కోరె కుమార్, మస్త్యాల హుస్సేన్, వెంకటేశ్వర్లు, లోడి మల్లేష్, శ్రీను పాల్గొన్నారు.

గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేయాలి

భువనగిరిరూరల్ : ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షే పథకాల లబ్ధిదారులను గ్రామ సభల్లో ఎంపిక చేయాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ అన్నారు. శుక్రవారం మండలంలోని బొల్లిపల్లి గ్రామంలో సీపీఎం గ్రామ కమిటీ, కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాల సంఘం మాజీ చైర్మన్ ఏదునూరి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెలిశాల మురళి, అబ్దుల్లాపురం వెంకటేష్, శ్రీనివాస్, వెంకటేష్, శ్రీరామ్ బాలకృష్ణ, నరేష్, వెంకటేష్, అశోక్, జహంగీర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని పీపల్‌పహాడ్ గ్రామానికి చెందిన ఎర్ర ముత్తమ్మ, రేవెళ్లి బుచ్చయ్య కుటుంబాలకు శుక్రవారం బీజేపీ జిల్లా నాయకుడు అర్ధ వెంకట్‌రెడ్డి రూ. 10వేల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో పులనగారి అశ్విన్‌కుమార్, పరమేష్, నర్సింహ, రాజు, నరేష్, గణేష్, అభిలాష్, భరత్, వెంకటేశ్, రంగయ్య, మధు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఎం.తుర్కపల్లిలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మర్రి రోశయ్య శుక్రవారం మృతిచెందాడు. మృతదేహాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ సందర్శించి నివాళులర్పించారు. అనతం రూ.20వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

రామన్నపేటకు మంత్రుల వరాల జల్లు

- 50 పడకల ఆస్పత్రికి రూ.10 కోట్లు
- వరద కాల్వకు రూ.4కోట్లు మంజూరు



బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మంత్రులకు స్వాగతం పలుకుతున్న ఎంపీపీ జ్యోతి, జెడ్పీటీసీ లక్ష్మి



మంత్రికి వినతిపత్రం ఇస్తున్న వైద్యారోగ్య సిబ్బంది

రామన్నపేట : మండలకేంద్రంలో పర్యటించిన రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి రామన్నపేటకు వరాల జల్లు కురిపించారు.మండల కేంద్రంలో రూ. 5.70 కోట్లతో నిర్మించనున్న 50 పడకల ఆస్పత్రి భవనం, రూ 2.50కోట్ల చేపట్టనున్న శ్రీ చెన్నకేశవ ఆలయ పునర్నిర్మాణ పనులకు శుక్రవారం వారు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.25లక్షలతో ఆధునీకరించిన ఉపకోశాధికారి కార్యాలయాన్ని ప్రారంభించారు. కాగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మండలంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రులు 50 పడకల ఆస్పత్రి అదనపు భవనాల నిర్మాణానికి రూ.10కోట్లు, లోతుకుంట పునరుద్ధరణ వరద కాలువ నిర్మాణానికి రూ. 4కోట్ల మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

మంత్రులకు ఘన స్వాగతం

మంత్రులకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేశారు. చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఎమ్మెల్యేకు ప్రశంసలు

బహిరంగ సభలో మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డిలు తమ ప్రసంగ సమయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ప్రశంసలతో ముంచెత్తారు. హైదరాబాద్‌కు రానే రాడని వస్తే ఉత్త చేతులతో తిరిగిరాడని, హైదరాబాద్‌లో క్వార్టర్ ఇస్తేకూడా తీసుకోకుండా నకిరేకల్ నుంచే అసెంబ్లీకి వచ్చి పోతుంటాడని ప్రశంసించారు. అరవైఏళ్లలో జరుగని అభివృద్ధిని కేవలం నాలుగేళ్లలో చేసి చూపించి నియోజకవర్గ రూపురేఖలు మార్చాడని కొనియాడారు. నియోజకవర్గానికి పిలిస్తే అభివృద్ధి పనులు ప్రారంభానికి పిలుస్తున్నాడేమో అనుకుంటే మళ్లీ కొత్త సమస్యలు ముందుపెట్టి నిధులు కోరుతాడని ప్రశంసించారు. తీరొజు ఐదారు గ్రామాలు తిరుగనిదే నిద్రపోడని హైదరాబాద్ వచ్చినట్టే వచ్చి నియోజకవర్గంలో ప్రత్యక్షమవుతాడని పొగిడారు.

వినతుల వెల్లువ

ఇంటర్మీడియట్ కాంటాక్ట్ ఒకేషనల్‌లో పనిచేస్తున్న 411మంది అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని ఉమ్మడి నల్లగొండ కాంటాక్ట్ అధ్యాపకులు, తెలంగాణ ఉద్యమకారుల కోసం సంక్షేమబోర్డును ఏర్పాటు చేయాలని ఉద్యమ ఫోరం మైనార్టీ విభాగం రాష్ట్రకన్వీనర్ ఎస్‌కే చాంద్ మంత్రులకు వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వినతిపత్రం అందజేశారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతి



పీఏసీఎస్ గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం గోదాం, ప్రహరీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంట్, రైతు వేదికలు, రైతు రుణమాఫీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్, వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, రావుల శేఖర్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షులు సామ రవీందర్‌రెడ్డి బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, చంద్రంయాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, నల్ల కిష్టమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, రాజమల్లేశ్, ఉండాటి మల్లేశ్, అలివేలుమంగ కొండల్‌రెడ్డి, ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, సహదేశ్, సత్తయ్య, గుర్రం నర్సిరెడ్డి, కౌన్సిలర్లు దారెడ్డి మంజుల వేణురెడ్డి, కొంగరి కృష్ణ, కర్నాటి రవి, గుండు మధు, సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, సర్పంచ్‌లు కంటె రాములు, కోట అంజిరెడ్డి, నాయకులు చిల్వేరు బాలనర్సింహ, నోముల మాధవరెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో నంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. బీటీ రోడ్లు, సీసీరోడ్లు, అండర్‌గ్రౌండ్‌డ్రెయినేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని అభివృద్ధిని ప్రజలకు అందిస్తున్న సీఎం కేసీఆర్ నాయకత్వానికి మళ్లీ ప్రజలు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్లు చింతల దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, ఎంపీటీసీలు బద్దం కొండల్‌రెడ్డి, చెన్నబోయిన వెంకటేశం, తడక పారిజాత, బోయ ఇందిర, జెల్ల ఈశ్వరమ్మ, సర్పంచ్‌లు బక్క స్వప్న, కాయితి రమేష్‌గౌడ్, బూర్గు చంద్రకళ, చౌట వేణుగోపాల్, బాతరాజు సత్యం, కల్లెం శ్రీనివాస్‌రెడ్డి, ఆకుల సునిత, గుర్రం కొండల్, కొలను శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాల పారిజాత, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, గిర్కటి నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో పోచంపల్లి పీఏసీఎస్ ఆదర్శం



సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పోచంపల్లి పీఏసీఎస్ అభివృద్ధిపథంలో పయనిస్తూ జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తుందని పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో పీఏసీఎస్ అర్ధవార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ సద్దిపల్లి బాల్‌రెడ్డి అర్ధవార్షిక నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సంఘం రూ.7 కోట్లతో లాభాల బాటలో ఉందనాన్నారు. రైస్‌మిల్లుల్లో తూకంలో జరుగుతున్న మోసాలను అరికట్టాలని, ధాన్యం తూకంలో కోత విధించకుండా చూడాలని పలువురు రైతులు తమ ఆవేదనను సభ దృష్టికి తీసుకొచ్చారు. అంతకు ముందు వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మృతికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, ఏఓ ఏజాజ్ అలీఖాన్, హార్టీకల్చర్ అధికారిణి కవిత, రావుల శేఖర్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్ గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, చంద్రారెడ్డి, నల్ల కిష్టమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, రాజమల్లేశ్, మల్లేశ్, అలివేలుమంగ కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సహదేశ్, సత్తయ్య, నర్సిరెడ్డి, చంద్రంయాదవ్, మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

సమతుల ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



వలిగొండ : సీమంతాలు చేస్తున్న శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి అన్నపూర్ణ

వలిగొండ : గర్భిణులు, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి అన్నపూర్ణ అన్నారు. మండలంలోని వర్కట్‌పెల్లి, నాగారం అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన పోషణ మాసోత్సవంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ శైలజ, సమీర మీర్జా, రజాక్, సుపర్వైజర్లు జి. ధనమ్మ, యశోద, పంచాయతీ కార్యదర్శి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

చౌటుప్పల్ : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ టి.శోభారాణి తెలిపారు. పట్టణ కేంద్రంలోని 5వ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహార మాసోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆరు నెలల చిన్నారులకు అన్నప్రాసన, మూడేళ్ల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు ఫర్హీన్ రూహిన్, అయిలమ్మ, పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మోత్కూరు : పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహారెడ్డి, జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మండల స్థాయి పోషణ మాసోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, డాక్టర్ హేమంత్‌కుమార్, సీడీపీవో జ్యోత్స్న, సూపర్‌వైజర్ మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తెలంగాణ నంబర్ వన్

యాదగిరిగుట్ట: అభివృద్ధి, సంక్షేమ పథకాల అములులో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నదని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం ఆలేరు మండలం పటేల్‌గూడెం, తుర్కపల్లి మండలం వెంకటపురం గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఆయా మండలాల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, మధు, గుంటి అయిలయ్య, వస్పరి అయిలయ్య, ఉపసర్పంచ్ గుంటి చంద్రయ్య, రాములు, బండ్రు గణేష్, నిడికొండ ప్రవీణ్ తదితరులున్నారు.

రూ.1,08,516కు లడ్డూ కైవసం



మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో రెడ్డి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి లడ్డూ వేలాన్ని శుక్రవారం నిర్వహించారు. లడ్డు వేలం పాటలో గ్రామానికి చెందిన ఎడమ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని రూ.1,08, 516లకు లడ్డూ దక్కించుకున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



భువనగిరిరూరల్ : వంటావార్పు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

భువనగిరిరూరల్ : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టి సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా ప్రాజెక్టు ఆఫీస్ ఎదుట వంటావార్పు నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా నాయకులు సునంద, రుక్మిణి, పద్మశామల, ప్రమీల, పావని, ధనమ్మ, సత్యలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల వంటావార్పు

ఆలేరురూరల్ : అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు వంటావార్పు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీల టీచర్ల ఉద్యోగాలను పర్మినెంట్ చేసే వరకు ఆందోళన విరమించేది లేదన్నారు. టీచర్లకు పది లక్షలు, ఆయాలకు ఐదు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలు, పార్టీ నాయకులు మద్దతు తెలపారు. అవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్, ఐఎఫ్‌టీయూ గడ్డం నాగరాజు, రాచకొండ జనార్దన్, ఇక్కిరి శ్రీను, శ్రీశైలం, జహంగీర్, తుంగ కుమార్ అంగన్‌వాడీ టీచర్లు, పద్మ, రమ, కొరుటూరి భాలమణి, విజయ, సంపూర్ణ, కళమ్మ, శారద, సరిత, ఉపేంద్ర, నర్సమ్మ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు చెల్లించాలి



భువనగిరిటౌన్ : ఒంటికాలిపై నిలబడి నిరసన తెలుపుతున్న కార్మికులు

భూదాన్‌పోచంపల్లి : పెండింగ్‌లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లు చెల్లించాలని సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు వెంకటమ్మ, భూలక్ష్మి, జ్యోతి, సరస్వతీ, సాలమ్మ, శివమ్మ, భాగ్య, కవిత, యాదమ్మ, విజయ, సుజాత, యశోదా తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మోటకొండూర్ మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఆంజనేయులు, కేతమ్మ, అరుణ, సంధ్య, రమాదేవి, బాలమణి ఉన్నారు.

కొనసాగుతున్న సమ్మె

భువనగిరిటౌన్ : మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఒంటి కాలిపై నిలబడి దండాలు పెడుతూ తమ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, జిన్న కృష్ణ నాయకులు నిర్మల, సంధ్య, లక్ష్మీ, స్వప్న, అనసూర్య, అండాలు, వాణి, కృష్ణవేణి, లలిత, సుగుణ పాల్గొన్నారు.

బీబీనగర్: పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గాడి శ్రీనివాస్, కార్మికులు వరమ్మ, వసంత, లక్ష్మి, పద్మ, నాగమణి, పారిజాత, కవిత, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఆలేరురూరల్: ఆలేరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ మొగులుగాని మల్లేషం కోరారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. గతంలో రూ.3కోట్ల క్రాఫ్ లోన్లు ఇవ్వగా.. ప్రస్తుతం రూ.12 కోట్లకు పెంచామన్నారు. ఆలేరు పీఏసీఎస్‌లో 1,027 మంది రైతులకు పంట రుణాలు మాఫీ అయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, సీఈఓ వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు కూళ్ల సిద్ధులు, ఆరె మల్లేషం, గవ్వల నర్సింహులు, మారుపల్లి భిక్షపతి పాల్గొన్నారు.

సత్యనారాయణ వ్రతాలు

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అనంతరం బెజగం సంతోష్ కుమార్ భాగ్యలక్ష్మి దంపతులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసు రమాదేవి, సత్యనారాయణ రజిత, అశోక్ , ప్రభాకర్, కృష్ణమూర్తి, నరసింహులు, దామోదర్ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

ఆలేరురూరల్: ఆలేరు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయమని మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీకి రాష్ట్ర ప్రభుత్వం టీయూఎఫ్‌ఐడీసీ కింద రూ.15 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, జెల్లి నర్సింహులు, వెంకటేష్, సంపత్ పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటాలు చేయాలి

యాదగిరిగుట్ట : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు పోరాటాలు చేయాలని ఆ పార్టీ యాదగిరిగుట్ట మండల ఇన్‌చార్జ్, రాష్ట్ర నాయకుడు పల్లె పాటి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండల బూత్ స్థాయి నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్, అచ్చయ్య, రాజమణి తదితరులున్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

తుర్కపల్లి: బీజేపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రవాస్ యోజన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, డొంకన రాజు గౌడ్, ఆకుల సైదులు, రమేష్, శ్రీనివాస్, నరసింహులు, పురుషోత్తం రెడి పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : మనువాద విధానాలకు వ్యతిరేకంగా నల్లగొండలో అక్టోబర్ 1న నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని సెక్యులర్ రైటర్స్ ఫోరం బాధ్యులు సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బట్టు రామచంద్రయ్య, ఎండీ అతహర్, వెంకటేష్, భాస్కర్ రెడ్డి, షేక్ హమీద్ పాషా, సిరిల్ బాబు, మహ్మద్ వసీమ్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

చేనేత సంఘాల సమావేశం

చౌటుప్పల్ : మండల పరిధిలోని నేలపట్ల, కొయ్యలగూడెం గ్రామాల్లోని చేనేత సహకార సంఘాల సర్వసభ్య సమావేశాలు శుక్రవారం సంఘం పర్సన్ ఇన్‌చార్జ్‌లు పిల్లలమర్రి శ్రీనివాస్, గడ్డం జయశంకర్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-23 ఆర్థిక లావాదేవీలు, 2023-24 బడ్జెట్ అంచనాలను ఆమోదించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇతర సమస్యలపై చర్చించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీలు తడక పారిజాత మోహన్, జెల్ల ఈశ్వరమ్మ వెంకటేశం, ఎల్లంబావి సర్పంచ్ గుర్రం కొండయ్య, ప్రతినిధులు తడక వెంకులు, గుర్రం కృష్ణయ్య, కోడెం రాములు, ఎన్నం రమేష్, గుర్రం శ్రీహరి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఏలె భాస్కర్, ఉపేందర్, మార్కండేయ, పొట్టబత్తిని హరేకృష్ణ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివి

అడ్డగూడూరు : స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివని ఎంపీపీ దర్శనాల అంజయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ముంగిపు ఉత్సవాల్లో భాగంగా తపాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నా మట్టి- నా దేశం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల ఇళ్ల నుంచి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో నల్గొండ నార్త్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రవి, ఉపసర్పంచ్ రణధీర్ రెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, ప్రభాకర్ , బుచ్చయ్య, నర్సయ్య, తరణ్ పాల్గొన్నారు.

రైతులకు అవగాహన సదస్సు

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని వంగపల్లి గ్రామంలోని రైతు వేదికలో జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శుక్రవారం శిక్షణ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం నిలువ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అనంతరం రామాజీపేట గ్రామంలోని గోదాములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ మరియాదాస్, శాస్త్రవేత్త జ్యోతి, మండల వ్యవసాయాధికారి రాజేష్ కుమార్, సర్పంచ్ కానుగు కవిత, ఎంపీటీసీ రేపాక మౌనిక, ఉపసర్పంచ్ రేపాక స్వామి, ఏఈఓ లావణ్య, రైతులు క్రిష్ణస్వామి, బాబు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో విఫలం

మోత్కూరు : హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందు ల సురేష్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మో త్కూరుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రాథమిక ఆరో గ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయిస్తానని ఇచ్చిన హామీ నేటికీ అమలు కాలేదన్నారు.

ఫిల్టర్ కూల్చిన వారిపై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని రాయిగిరిలోని పంచాయతీ వాటర్ ఫిల్టర్‌ను కూల్చిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ బీజేపీ నాయకులు ఈదులకంటి కర్ణాకర్ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.

ఘనంగా ఉజ్జీవ సభ

అడ్డగూడూరు : మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో శుక్రవారం ప్రేయర్ పవర్ చర్చిలో ఉజ్జీవ సభను సర్పంచ్ పిల్లి శ్రీకళ సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేయర్ పవర్ చర్చి వ్యవస్థాకుడు బ్రాణమ్, సుందర్ ఉన్నారు.

మిరియాల కిష్టయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

మోత్కూరు : ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన చేనేత కార్మికుడు మిరియాల కిష్టయ్య కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట జెల్ల నాందేవ్, వడ్డేపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులు ప్రారంభం

వలిగొండ : మండలంలోని మొగిలిపాక చెరువులో బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులను శుక్రవారం బీఆర్ఎస్ నాయకుడు ముద్దసాని కిరణ్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో నర్సింహ, భిక్షపతి, పాల సంఘం చైర్మన్ సత్తయ్య, శంకరయ్య, రమేష్, విష్ణు, అనసూర్య, సత్యరాములు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అక్రమ కేసులు బనాయించడం తగదు

మోత్కూరు : సమస్యలపై పోరాడుతున్న వారిపై అక్రమ కేసులు బనాయించడం తగదని ఎస్ఎఫ్ఐ మోత్కూరు మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించారన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా

వలిగొండ : కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులైన తుమ్మల యుగంధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నా నియామకానికి సాహకరించిన పార్టీ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

లబ్ధిదారులకు చేరని సంక్షేమ పథకాలు

ఆలేరురూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరడం లేదని సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ ఆరోపించారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని నిర్వహించిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సుదగాని సత్యరాజయ్య, జూకంటి పౌల్, తులసయ్య, పిక్క గణేష్, బుగ్గ నవీన్ పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మి అందించాలి

మోటకొండూర్: మండల కేంద్రంలో అర్హులందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింపచేయాలని సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత కోరారు. శుక్రవారం మోటకొండూర్ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుగ్గ భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు కాంబోజు నాగరాజు, జంగవెల్లి జహంగీర్, జూకంటి ప్రమీల, సత్తమ్మ, నర్సమ్మ తదితరులున్నారు.

జిల్లా కేంద్రంలోనే మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని వినతి

భువనగిరి : జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలను జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేశారు.

జోన్ స్థాయికి విద్యార్థుల ఎంపిక

రాజాపేట : జిల్లా కేంద్రంలో నిర్వహించిన 67వ స్కూల్‌గేమ్స్‌లో రాజాపేట మండలంలోని బొందుగుల ఉన్నత పాఠశాకు చెందిన ఉప్పరి ఉమ, రాజాపేట ఉన్నత పాఠశాలకు చెదిన కందకుర్తి దర్శినిలు ఖో-ఖో అండర్ 14 విభాగంలో జోన్ స్థాయికి ఎంపికయ్యారు. శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బూర్గు మహేందర్‌రెడ్డి,, అష్రఫ్ జానీ షేక్ పీడీ గవ్వల రాములు, పీఈటీ మధు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రీట, వసంతకుమారి, గోపాల్, కోటేశ్వరావు, రామ్మోహన్, వరలక్ష్మి, సంపత్‌కుమార్‌లు విద్యార్థులను అభినందించారు.

హెల్పేజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో సమావేశం

చౌటుప్పల్ : చౌటుప్పల్, పోచంపల్లి మండలాల వృద్ధుల స్వయం సహాయక సంఘాల సమావేశాన్ని శుక్రవారం హెల్పేజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్వతంత్ర సమరయోధురాలు రావూరి మనోరమ, భారతి, ఏతేంద్రయాదవ్, మమత, భద్రమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సభ్యులుగా మోత్కూరు వాసులు

మోత్కూరు : రైతు సమన్వయ సమితి యాదాద్రి భువనగిరి జిల్లా సభ్యులుగా మోత్కూరు పట్టణానికి చెందిన దబ్బెటి శైలజరమేష్, జంగ శ్రీనులను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు కొల్పుల అమరేందర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నియామకానికి సహకరించిన తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, రైతు సంస్థ జిల్లా అధ్యక్షుడు అమరేందర్‌లకు శైలజ, జంగ శ్రీను కృతజ్ఞతలు తెలిపారు.